స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 78 | గురువారం, 6 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 78 | THURSDAY, AUGUST 6, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


హైడ్రా కమిషనర్
## రంగనాథ్ సంతకం ఫోర్జరీ

• నో అబ్జెక్షన్ ఫైర్ సర్వీస్ పత్రాలు ఇంటర్ బోర్డుకు సమర్పణ • 8 ఇంటర్ కాలేజీలపై చర్యలకు ఆదేశం

2 లో..

తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రను
# ఒప్పించండి

• తెలంగాణ–మహారాష్ట్ర మధ్య సమావేశం ఏర్పాటు చేయండి • జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి • పీఎంకు రాసిన లేఖ.. పీఎంవో స్పందనపై చర్చ • చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ



న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తాను రాసిన లేఖ, దానికి మిగతా 2లో..

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. 150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్లలోపు ఉంటుందని తెలిపారు. తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని వివరించారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా
# విశాఖ రీజియన్ అభివృద్ధి

• వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టులకు ప్రణాళిక • రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు • విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి, (వార్త వేదిక సూర్య): సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిధుల కన్వర్జెన్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలని తెలిపారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. రూ.3.50 నుంచి రూ.4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖపట్నం రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సూక్ష్మస్థాయి ప్రణాళిక ద్వారా విశాఖపట్నం రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ ప్రాజెక్టు లక్ష్యమని స్పష్టం చేశారు. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్‌టెక్ ఎనర్జీలపై దృష్టి సారించాలన్నారు. మలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలని సీఎం సూచించారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించేలా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు. రూ.3.50‘4 లక్షల కోట్ల పెట్టుబడులు.. ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు మిగతా 2లో..

## 22ఏ ఫిర్యాదులకు 45రోజుల్లో పరిష్కారం

• నిషేధిత జాబితాలో కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా చేర్చలేదు • భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు • రెవెన్యూ, జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ మిగతా 2లో..

రైతుల ఆత్మహత్యలు
# కనబడడం లేదా?





• పభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు • చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి • దేవరపల్లి పర్యటలో జగన్ ఘాటు విమర్శలు • పొగాకు రైతులకు జగన్ పరామర్శ

కాకినాడ, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య): ఏపీలో చంద్రబాబు పాలనలో విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కని పిస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్ బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో ని దేవరపల్లిలో పర్యటించారు. ఈ సంద ర్భంగా పొగాకు యార్డులో రైతులను పరా మర్శించి.. కొనుగోలు కేంద్రం వారితో ము ఖాముఖి అయ్యారు. అనంతరం వైఎస్ జగన్ విడియాతో మాట్లాడుతూ.. 'చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు నష్టపోతున్నాయి. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు. చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ. చంద్రబాబు వల్ల ప్రజలకు బాధే మిగిలింది. 27 నెలల బాబు పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదు. రాష్ట్రంలో రైతులు రోడ్డునపడ్డారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి కనబడటం లేదా?. బాధిత రైతు కుటుంబాలను కనీసం పరామర్శించలేదు. చంద్రబాబు పాలనలో రైతులు నష్టపోయారు. పొగాకుతో పాటు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. పొగాకు రైతులు ఆందోళనలో ఉన్నారు. గిట్టుబాటు ధర రాక వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వ పెద్దలు పరామర్శించలేదు. వైఎస్సార్ సీపీ హయాంలో పొగాకు ధర రూ.289గా ఉంది. కానీ, ఇప్పుడు కేజీ పొగాకు ధర రూ.236 మాత్రమే పలుకుతోంది. కూటమి ఉత్తరాది ప్రాంతంలో టొబాకో బోర్డు 49.70 మిలియన్ కేజీల పొగాకును కొను గోలు చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ 10 మిలియన్ కేజీలు (20? కంటే తక్కువ) మాత్రమే కొనుగోలు చేశారు. ?రాష్ట్రంలో ఈ సంవత్సరం 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి కాగా. ఇప్పటివరకు కేవలం 47.3 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు జరిగింది. వేలం కేంద్రాలలో 30నుండి 40శాతం వరకు పొగాకును రిజెక్ట్ చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి ప్రతి గ్రేడ్‌కు ప్రారంభ ధరను నిర్ణయించడం వల్ల కంపెనీల మధ్య పోటీ పెరిగి రైతులకు మిగతా 2లో..



## తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం

• పోలీస్,ఫైర్, అంబులెన్స్‌కు ఇక ఒక్కటే నంబర్ • సేవలను ప్రారంభించిన డిజిపి సివి ఆనంద్

హైదరాబాద్, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో డయల్ 112 సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఏ ఫిర్యాదుకైనా ఇక 112 ద్వారా సమాధానం వస్తుంది. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మిగతా 2లో..

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర

• గోదావరి రివర్ బోర్డు ఎజెండాలో ఎపికి అనుకూల నిర్ణయాలు • 18న జరిగే భేటీ ఉన్నా ఎందుకు నోరు మెదపడం లేదు • కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య): ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు లభించిన తర్వాత వాటిని సవిక్షించి రద్దు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని మాజీ మంత్రి, బీఆరఎస్ నేత తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో సాధించిన తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే దిశగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. ఒక ఉద్యమకారుడిగా ఈ పరిణామాలను చూస్తుంటే తనకు కడుపు రగులుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు ఇచ్చిన ప్రాజెక్టులు రద్దు చేయాలనే ధైర్యం ఏపీకి ఎక్కడిదని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతులు తెస్తే.. ఆ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే, జీఆరఎంబీ ఎజెండాలో పెట్టాడు.కాళేశ్వరం, మిగతా 2లో..



## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క

• గాంధీ భవన్‌లో ప్రజలతో ముఖాముఖి • వినతులపై వెంటనే చర్యలకు ఆదేశాలు • కామారెడ్డికి రూ.70.19 కోట్ల గ్రామీణ రహదారులు • హైదరాబాద్‌లో వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం

2 లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 78 గురువారం 6 ఆగస్టు, 2026

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క

- గాంధీ భవన్‌లో ప్రజలతో ముఖాముఖి
- వినతులపై వెంటనే చర్యలకు ఆదేశాలు
- కామారెడ్డికి రూ.70.19 కోట్ల గ్రామీణ రహదారులు
- హైదరాబాద్‌లో వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య):

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించి ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని, ప్రజలు కార్యా లయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధరణి అమ లులో జరిగిన అక్రమాలు, భూ ఆక్రమణలు, పట్టాదారు పాస్ పుస్తకాల మార్పులు, ఇంది రమ్మ ఇళ్ల మంజూరు, పోలీసు నియామకాల్లో వయోపరిమితి పెంపు, గత ప్రభుత్వ హయాంలో నమోదైన పోలీసు కేసుల ఉపసం హరణ, అటవీ శాఖ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు. వాటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి మాట్లా డుతూ ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలమని, ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం హ్యామ్ విధానంలో కామారెడ్డి నియోజకవర్గానికి రూ.70.19 కోట్ల విలువైన గ్రామీణ రహదారులు మంజూరు చేసినందు కు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో పాటు కామారెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకు లు మంత్రి సీతక్కను సచివాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. కామారెడ్డి చరిత్రలో ఈ స్థాయిలో గ్రామీణ రహదారు లకు నిధులు మంజూరైన సందర్భం ఇదే తొలిసారని వారు పేర్కొన్నారు. సోమాజిగూ డలోని హోటల్ కత్రియలో వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ ప్రతినిధి కార్యాలయాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్–రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగు తున్న స్నేహ, సహకార సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. విద్య, వైద్యం, పరిశోధన, సాంకేతికత, పర్యాటకం, సంస్కృతి, వ్యాపారం వంటి రంగాల్లో ఈ కార్యాలయం కొత్త అవకాశాలకు వేదికగా నిలుస్తుందని తెలిపారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ

- నో అబ్జెక్షన్ ఫైర్ సర్వీస్ పత్రాలు ఇంటర్ బోర్డుకు సమర్పణ
- 8 ఇంటర్ కాలేజీలపై చర్యలకు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య):

హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎనిమిది ప్రైవేటు కాలేజీలు.. రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేశాయి. హైడ్రా పేరును దుర్వినియోగం చేస్తూ నకిలీ ఫైర్ ఎన్‌వోసీలను సృష్టించిన కళాశాలలు.. వాటిని ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించాయి. ఈ విషయం గుర్తించిన అధికారులు దీనిపై విచా రణ చేపట్టగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. దీంతో నకిలీ పత్రాలు సమర్పించిన ఎనిమిది ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయా లని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశా రు. అలాగే ఈ ఘటనపై లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఫోర్జరీ, నకిలీ పత్రా ల సృష్టి తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హైడ్రా పేరుతో నకిలీ ఫైర్ నో అ'జబెక్షన్ సర్టిఫికెట్లు సృష్టించి ఇంటర్మీడియ ట్ బోర్డుకు సమర్పించిన వ్యవహారం వెలుగు లోకి వచ్చింది. ఈ కేసులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు గుర్తించిన అధికారులు 8 ప్రైవేటు జూనియర్ కాలేజీలపై కేసు నమోదు చేశారు. ఈ పత్రాల ఆధారంగా గుర్తింపు పొందేందుకు ప్రయ త్నించినట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయడంతో లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యా ప్తులో తెల్లాపూర్, చిక్కడపల్లి, ఎసఆర్ నగర్, మెహిదీపట్నం, బర్కత్‌పురా ప్రాంతంలోని 8 ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఈ ఫోర్జరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఆయా కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్మీడి యట్ బోర్డుకు ఫిర్యాదు చేసినట్లు సమాచా రం. ఇదిలా ఉండగా.. ఇదే తరహాలో సమ ర్పించిన మరో 60 ప్రైవేటు కాలేజీ ఫైర్ ఎనఓసీలను కూడా అధికారులు స్క్రూటినీ చేస్తున్నారు.

# తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రను ఒప్పించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్శక్తికి పంపిన లేఖ విషయాన్నిముఖ్యమంత్రి జల్‌శక్తి మం త్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148విటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రా ష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రికి గుర్తు చేశారు. తుమ్మిడి హెట్టి వద్ద148విటర్ల నుంచి 152విటర్లవరకు ఎత్తు తో బ్యారేజీ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రికి సీఎం వివరించా రు. అధ్యయనం ప్రకారం 148విటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152విటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మిం చినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందన్నా రు. ముంపులోనూ 50 శాతం నదీగర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని కేంద్ర మంత్రి పాటిల్‌కు సీఎం వివరించారు. 148విటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితేగ్రావిటీద్వారా కావల్సినంత నీరు సరఫరాచేయలేమని, కాబట్టి150 నుంచి 152విటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పిం చాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను సీఎం కోరారు.
తుమ్మిడిహెట్టివద్ద150 నుంచి 152విటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరాతో విద్యుత్ వినియోగం భారం



ఉండద ని, ఈ నేపథ్యంలో బ్యారేజీ నిర్మాణానికి మహారా ష్ట్రను ఒప్పించాలని కోరారు. ఈ అంశంపై సాధ్యమై నంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్యసమా వేశం ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పా టిల్‌ను రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పూర్తిగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీటి వసతి ఏర్పడుతుందని సీఎం వివరించారు.
ప్రధానమంత్రికార్యాలయం నుంచి లేఖ అందిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమా వేశం ఏర్పాటు చేసి తొలుత తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల పక్రియప్రారంభిస్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. ఆ తర్వాత తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావే శం ఏర్పాటు చేస్తానని జల్‌శక్తి మంత్రి ముఖ్యమంత్రి కి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేంనరేందర్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాంనాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వప్రత్యేకప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారుఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ.శ్రీధర్ పాల్గొన్నారు.

# 22ఏ ఫిర్యాదులకు 45రోజుల్లో పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సవిక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు. 'రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశిరచిన 45 రోజుల గడువులోనే అన్ని పక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఏ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు ? ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

సీతారామ లాంటి 7 ప్రాజెక్టులు రద్దు చేయండి.. తెలంగాణ నోటికాడ ముక్క లాక్కొండని ప్రతిపాదించారు. దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. ఈనెల 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సవిక్షించాలని జీఆరఎంబి సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీఆరఎంబీలో రెండు రాష్ట్రాలుంటాయి. కేంద్రప్రభుత్వం చైర్మన్‌గా ఉంటే.. ఓవైపు తెలంగాణ ఇంజనీర్లు, మరోవైపు ఏపీ ఇంజనీర్లు ఉంటారు.. జీఆరఎంబీలో ఈ ఎజెండా తయారవుతుంటే తెలంగాణ ఇంజనీర్లు ఏం చేస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒకవేళ తెలంగాణ ఇంజనీర్లు రేవంత్ రెడ్డికి చెప్పినా ఆయన పట్టించుకోలేదా..? అసలు ఈ ఎజెండా ఎట్లా వచ్చింది. ఇచ్చిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడిగే ధైర్యం ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కడిది. ఇది ఎజెండాలో పెట్టే జీఆరఎంబీకి ఎక్కడిది..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ అంటే ఎట్లా కనబడుతుంది వికు. త్యాగాల పునాదుల విద, పోరాటాల విద సాధించుకున్న ఈ తెలంగాణ నీళ్ల కోసం జరిగిన ఈ ఉద్యమంలో కేసీఆర్ కష్టపడి 383 టీఎంసీల గోదావరి జలాలను మేం అనుమతులు తెచ్చినమన్నారు. తెచ్చిన అనుమతులు రద్దయితయా..? అని హరీశ్ రావు అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 ఏండ్లలో ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతి తేలేదు.. ఒక్క టీఎంసీకి కూడా వికు క్లియరెన్స్‌లు తేలేదు. విరొచ్చిన తర్వాత డీపీఆర్‌లు రిటర్న్ వచ్చినయి. సమ్మక్క బ్యారేజ్, పాలమరు ఎత్తిపోతల పథకం డీపీఆర్ రిటర్న్ వచ్చింది. వార్ధా డీపీఆర్ రిటర్న్ వచ్చింది ఒక్కో ప్రాజెక్టు వాపసు వస్తున్నాయి. పైగా బీఆరఎస్ తెచ్చిన అనుమతులు రద్దు చేయాలనే ఎజెండా వచ్చింది. ఎంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇదని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆరఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టు 25న ఎంతో కష్టపడి సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు సాధించిందని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఉరి వేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా 47 టీఎంసీల సమ్మక్క సాగర్ ప్రాజెక్టును వదులుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోరగా, తెలంగాణ ప్రభుత్వం దానికి అంగీకరించిందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నీళ్ల వాస్తవానికి ప్రస్తుత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్ నగర్‌కు వెళ్తాయని, అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తాము ఈ అంశాన్ని లేవనెత్తిన రెండు రోజులకే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన ఏడు అనుమతులను రివ్యూ చేస్తామని కేంద్రం చెబుతున్నప్పటికీ బీజేపీ నేతలు ఏమాత్రం స్పందించకపోవడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భయపడి కేంద్ర మంత్రులు పెదవులు మసుకుంటున్నారని, దీనిపై బీజేపీ వెంటనే స్పందించకపోతే తెలంగాణ ప్రయోజనాల కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. తెలంగాణలో ప్రస్తుతం చంద్రబాబు బంటు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే జీఆరఎంబీ అజెండాలో ఇలాంటి ప్రతిపాదనలు వస్తున్నాయని, ఒకవేళ కేసీఆర్ సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ లేదా కేంద్రానికి ఇంత ధైర్యం వచ్చేదా అని ప్రశ్నించారు. ఏపీ మలాలు ఉన్న అధికారులు తెలంగాణ ఇరిగేషన్ శాఖలో బాధ్యతలు వహిస్తుండటం వల్లే ఇలా జరుగుతోందని ఆరోపించారు. జీఆరఎంబీ సమావేశ అజెండా నుంచి గోదావరి, బనకచర్ల అంశాలను తొలగించాలని, ఈ అజెండాను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై పార్లమెంట్‌లో ఉన్న కాంగ్రెస్ ఎంపీలు గళం విప్పాలని కోరారు. ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం రిట్, సూట్ పిటిషన్ల పేరుతో ఏడాది కాలంగా సమయం వృథా చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందాలతో గోదావరి, బనకచర్ల ప్రాజెక్టులకు ఒప్పుకున్నారని ఆరోపించారు. గోదావరి జలాల్లో తెలంగాణకు చట్టబద్ధంగా 960 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ, రాష్ట్ర హక్కులు కాలరాస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తూ బొమ్మలాగా కూర్చున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్ట్రానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయడమంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని మాజీ మంత్రి విమర్శించారు. గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదన్నారు. తెచ్చిన అనుమతులు కూడా ఇప్పుడు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతి ఇవ్వొద్దని ఏపీ చెబితే ఉఖీఓఃలో పెట్టారని మండిపడ్డారు. బనకచర్ల, మల్లన్నసాగర్ కడతారు కానీ.. సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దని హరీశ్ రావు ప్రశ్నించారు.

## సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

రాబట్టేలా కార్యాచరణ. బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టు గా పెట్టుకుని విశాఖ రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వ ఆలోచన. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని.. ప్రతి రంగాన్ని పరి గణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్‌'టెక్ ఎనర్జీ ఉండాల న్నారు. మలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలన్నారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. నిధుల కన్వర్జెన్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలన్నారు.

## రైతుల ఆత్మహత్యలు కనబడడం లేదా?

(మొదటి పేజీ తరువాయి)

మంచి ధర లభించింది. రూ. 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ. 7,800 కోట్ల మేర కొనుగోళ్లు చేపట్టాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ. 1 లక్ష వరకు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. 84.66 లక్షల మంది రైతులకు రూ. 2,050 కోట్లు అందించాం. చంద్రబాబు వచ్చాక సున్నా వడ్డీ పథకం రద్దు చేశారు. రైతు భరోసా సాయంలో కూడా కోతలు పెట్టారు. చంద్రబాబు పాలన రైతులకు హానికరం. కూటమి ప్రభుత్వం దళారీతో రాజీ పడింది. దళారులు సిండికేటుగా మారి రైతుల పొట్టగొడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకుంటాం' అని హావి ఇచ్చారు. అంతకుముందు.. వైఎస్ జగన్‌తో దేవరపల్లి పొగాకు రైతులు తమ ఆవేదనను చెప్పుకున్నారు. గిట్టుబాటు ధర లేదని వాపోయిన పొగాకు రైతులు. కూటమి ప్రభుత్వం వచ్చాక నష్టపోయామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఎమ్మెల్యే, ఎంపీగానీ ఇక్కడికి రాలేదన్న రైతులు. 98 శాతం పొగాకును రూ.170కే కొంటున్నారు. విరు వస్తున్నారని రూ.10 పెంచారు. వైఎస్సార్‌సీపీ హయాంలో లక్ష వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో రుణానికి వడ్డీ వసూలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. కేజీ పొగాకుకు రూ.70 నష్టపోతున్నాం. పొగాకు కొనే దాని కంటే రిజక్ట్ చేసేదే ఎక్కువ. ఎకరానికి రూ.3 లక్షల పెట్టుబడి.. గిట్టుబాటు రావడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో లోగ్రేడ్ పొగాకు కూడా కొనేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వంతో మేము నష్టపోతున్నాం అని అన్నారు.



## జగన్ దేవరపల్లి పర్యటన
## భారీగా తరలివచ్చిన అభిమానులు

కాకినాడ, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య):

కూటమి ప్రభుత్వంలో పొగాకు రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారంటూ వారి సమస్యలను తెలుసుకునేందుకు జగన్ దేవరపల్లి పర్యటన చేపట్టారు. రైతులను పరామర్శించడంతో పాటు పొగాకు యార్డ్‌ను పరిశీలించారు. అయితే ఈ పర్యటనకు పోలీసులు పలు ఆంక్షలు విధించిన నేపథ్యంలో.. జనసందోహం మాత్రం తగ్గలేదు. బారికేడ్లు, భద్రతా ఏర్పాట్లు, నియంత్రణ చర్యలు ఉన్నప్పటికీ జగన్‌ను చూసేందుకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రోడ్ల వెంట, పర్యటన మార్గాల్లో జనం బారులు తీరడం కనిపించింది. ఈ క్రమంలో.. ఓ మహిళ ప్రదర్శించిన ఫొటో అందరి దృష్టిని ఆకర్షించింది. 'ఆంధ్ర రాష్ట్రానికి ఒక్కడే రారాజు' అంటూ జగన్ చిత్రాన్ని చూపించడం సోషల్ విడియాలోనూ చర్చకు దారితీసింది. చుట్టుపక్కల మహిళలు, కార్యకర్తలు ఆ ఫొటోను పైకి ఎత్తి పట్టుకోగా.. పలువరు ఆ ఫొటోతో సెల్ఫీల కోసం ఎగబడ్డారు. అదే సమయంలో.. రాసిపెట్టుకోండి 2029లో జగనే సీఎం, వైఎస్ జగన్ మా దేవుడు అంటూ కొందరు ఫ్లెక్సీలు ప్రదర్శించారు.

## తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, టిజిఐసిసి నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షి స్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బేస్డ్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు. యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నా మ ని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్‌లో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# రంగారెడ్డి



## సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఘనంగా కురుమల పూజలు

### జై మహంకాళి నామస్మరణతో మారుమ్రోగిన లష్కర్ సంప్రదాయ బోనాల వేడుకల్లో భారీగా పాల్గొన్న కురుమ సంఘం

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :



సికింద్రాబాద్ లష్కర్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో బుధవారం కురుమల సంప్రదాయ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భోలక్‌పూర్ బీరప్ప గుడి నుంచి ప్రారంభమైన భక్తుల ఊరేగింపు మల్లన్నగుడి, బన్సీలాల్‌పేట్, సుభాష్‌రోడ్, కురుమ బస్తీ, పెద్దమ్మ గుడి తదితర ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా "జై మహంకాళి" నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తిరసంతో మారుమ్రోగాయి.

కురుమలు వందల ఏళ్లుగా మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించడం తమ సాంప్రదాయమని పెద్దలు తెలిపారు. తమ కులదైవాలైన అక్క మహంకాళి, బీరప్ప, మల్లన్న దేవతలకు రాష్ట్రవ్యాప్తంగా బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా సికింద్రాబాద్‌లో కురుమలు తమ పూర్వ వైభవాన్ని చాటేలా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ సరిత తిరుపతయ్య, బీజేపీ సీనియర్ నాయకుడు చీర సత్యనారాయణ, మహంకాళి దేవాలయ కమిటీ సభ్యుడు సోనాలి సునీల్ కురుమ, హెచ్‌పీకేఎస్ అధ్యక్షుడు మధారం కృష్ణ, హెచ్‌పీకేఎస్ వ్యవస్థాపకుడు, హైదరా బాద్--పాలమూరు జంట నగరాల అధ్యక్షుడు కొల్లంపల్లి శ్రీనివాస్, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ కౌన్సిలర్ నటరాజ్, కొంగల పాండు, వన్నడి రమేష్, సునీల్, జాత్రామ్ శ్రీను, ఉప్పల్ శ్రీను, వేణుగోపాల్, రిషి, దినేష్, శివతో పాటు పెద్ద సంఖ్యలో కురుమ కులస్థులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఓల్డ్ కర్నూల్ రోడ్డులో తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లు.. ప్రాణాలకు ముప్పు

### - భారీ వర్షంలో ప్యాసింజర్ ఆటో, లారీ ఇరుక్కొన్న ఘటనలు

### -పలువురికి గాయాలు

### - వెంటనే మూతలు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :



మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డులో శివసాయి ధర్మకాంటా నుంచి దర్గా వరకు డ్రైనేజీ మ్యాన్ హోల్‌లకు మూతలు లేకపోవడంతో వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. భారీ వర్షాల సమయంలో రహదారిపై నీరు నిలిచిపోవడంతో ఏ మ్యాన్‌హోల్‌కు మూత ఉందో, ఏది తెరిచి ఉందో గుర్తించడం కష్టంగా మారుతోంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. సుమారు 10 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్యాసింజర్ ఆటో తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో పలువురికి స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. మరో ఘటనలో లారీ కూడా అదే విధంగా మ్యాన్‌హోల్‌లో ఇరుక్కుపోయింది.

ప్రమాదాలు పునరావృతం అవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ప్రమాదం జరిగేలోపు శివసాయి ధర్మకాంటా నుంచి దర్గా వరకు ఉన్న అన్ని మ్యాన్‌హోల్‌లకు వెంటనే బలమైన మూతలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు.

## హైడ్రా పేరుతో నకిలీ ఫైర్ ఎన్ఓసీలు

### - ఎనిమిది ప్రైవేట్ కళాశాలలపై కేసు

### - హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ.. మరో 60 కళాశాలల పత్రాలపై దర్యాప్తు

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :

హైదరాబాద్‌లో సంచలనం రేపిన ఫైర్ ఎన్ఓసీ ఫోర్జరీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని నకిలీగా రూపొందించి ఫైర్ ఎన్ఓసీలు సృష్టించినట్లు ఎనిమిది ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి.

ఈ నకిలీ ఫైర్ ఎన్ఓసీ పత్రాలను ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. దీంతో సంబంధిత ఎనిమిది కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై లేక్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 337, 336(3), 340(2), 318(4)తో పాటు 3(5) కింద కేసు నమోదు చేశారు.

తెల్లాపూర్, చిక్కడపల్లి, ఎస్ఆర్ నగర్, మెహదీపట్నం, బర్కత్‌పుర ప్రాంతాల్లోని కళాశాలల యాజమాన్యాలు ఈ ఫోర్జరీకి పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఇదే తరహాలో సమర్పించిన మరో 60 కళాశాలల ఫైర్ ఎన్ఓసీ పత్రాలను కూడా అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు.

# శిశువు ఆరోగ్యానికి తల్లిపాలే అమృతం



### - ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ రామకృష్ణ మఠం కమిటీ హాల్లో బుధవారం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిశువు జననం తర్వాత మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యానికి బలమైన పునాది పడుతుందని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు తప్ప మరే ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వాల్సిన అవసరం లేదని వివరించారు. తల్లిపాలలో శిశు వుకు అవసరమైన అన్ని పోషకాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉండటంతో పాటు రోగనిరోధక శక్తి పెంపొందుతుందని చెప్పారు.

తల్లిపాలు తాగే పిల్లల్లో అంటువ్యాధులు, పోషకాహార లోపం, జీర్ణ సంబంధిత సమస్యలు తక్కువగా ఉంటాయని, మానసిక, శారీరక ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే బాలింతలు సమతుల్య పోషకాహారం తీసుకుంటూ, వైద్యుల సూచనలు పాటిస్తూ శిశువులకు క్రమం తప్పకుండా తల్లిపాలు అందించాలని సూచించారు. ప్రతి తల్లి తన బిడ్డకు కనీసం రెండేళ్ల వరకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశు సంరక్షణ, తల్లి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న తల్లులకు ఆరోగ్య సూచనలు అందజేసి, తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఎల్ఓ సూపర్వైజర్ సాంబరాజు, ఏఎన్ఎం జాబేదా, ఆశా వర్కర్ మీనా, అంగన్వాడీ టీచర్లు కుడికాల రాజేశ్వరి,టి.వెంకటేశ్వరమ్మ, డి.సునీత, ఆర్‌పీలు భారతి, యశోద , గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల చిన్నారిపై తండ్రి అమానుష దాడి

### ప్రాణాపాయ స్థితిలో బాలుడు

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :



హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్ పరిధిలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య జరిగిన కుటుంబ కలహాల నేపథ్యంలో నాలుగేళ్ల కుమారుడు అర్మాన్‌పై తండ్రి సల్మాన్ (25) అత్యంత క్రూరంగా దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్--104సమీపంలో జరిగిన ఈ ఘటనలో, తండ్రి చిన్నారి తలను పిల్లర్‌కు బలంగా కొట్టడంతో పాటు, పైకి ఎత్తి నేలపై పడేసి, అనంతరం లారీ కిందకు నెట్టేందుకు ప్రయత్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు..ఘటనను గమనించిన స్థానికులు వెంటనే బాలుడిని రక్షించి సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఉదయం 7:29 గంటలకే డయల్--100కు సమాచారం అందించినప్పటికీ, పోలీసులు ఉదయం 8:35 గంటలకు మాత్రమే ఘటనాస్థలికి చేరుకున్నారని స్థానికులు ఆరోపించారు. పోలీస్ స్టేషన్ రెండు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ గంటకు పైగా ఆలస్యంగా స్పందించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులే నిందితుడు సల్మాన్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఓటరు జాబితా సవరణకు బీఆర్ఎస్ సహాయ శిబిరాలకు విశేష స్పందన

### - ఆగస్టు 10 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటామని అందె లక్ష్మణ్ రావు వెల్లడి

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :

మణికొండ--నెక్నంపూర్ డివిజన్లలో ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు కాపాడుకోవడం, సద్వినియోగం చేసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలో పోలింగ్ బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఓటర్లు తమకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను బీఎల్‌వోల వద్ద పొందడంతో పాటు, 2002 సంవత్సరానికి సంబంధించిన తమ లేదా తమ పూర్వీకుల ఓటరు వివరాలను సమర్పించి ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి మ్యాపింగ్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. మొదట జూలై 24, అనంతరం ఆగస్టు 3 వరకు గడువు ఉండగా, ఎన్యూమరేషన్



ఫారాలు సమర్పించ లేకపోయిన ఓటర్ల సౌలభ్యం కోసం ఎన్నికల సంఘం గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న సహాయ శిబిరాల ద్వారా స్థానిక ప్రజలకు ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ సేవలను ఆగస్టు 10 వరకు కొనసాగిస్తామని, మణికొండ, నెక్నంపూర్ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటామని పేర్కొన్నారు. అవసరమైన వారు 8297003033 నంబర్‌లో సంప్రదించవచ్చని అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, సుమనలిని, షేక్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కారమే లక్ష్యం



### - కొత్త వీధి దీపాల ఏర్పాటు

### బిఆర్ఎస్ నాయకురాలు

### - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 05 (వార్త వేదిక సూర్య)

ప్రజా సమస్యలకు పరిష్కారమే లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. తార్నాక డివిజన్ నాగార్జున నగర్ కాలనీ ప్రాంతాలలోని గత కొన్ని రోజులుగా రాత్రి సమయంలో తగినంత వెలుతురు లేక ప్రజలు, మహిళలు, విద్యార్థులు మరియు వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా వెంటనే ఈ సమస్య తెలుసున్న బిఆర్ఎస్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ అక్కడికి చేరుకుని కొత్త స్ట్రీట్ లైట్ల ఏర్పాటు ద్వారా ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..స్థానికుల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన ఈ అభివృద్ధి పనిని కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు ఆ సమస్యను సంబంధింత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.



## తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

### కె జి కె స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుడద గోపి

### బాల్నే వెంకట మల్లయ్య

### బస్వగాని మహేందర్ గౌడ్

జనగాం ఆగస్టు 05 (వార్త వేదిక సూర్య )




తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన ధర్మ బిక్షం బైరు మల్లయ్య తొట్ల మల్సూర్ దేశిని చిన్న మల్లయ్య పెరుమండ్ల జగన్నాథం గణగాని గౌరయ్య దూడల నరసయ్య ఎంతోమంది నాయకులను స్మరించుకుంటూ. మహబూబాద్ జిల్లా ఆగస్టు 2 నుండి ప్రారంభమై 18 వరకు జరిగే అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ..

తేదీ 05/08 /2026 బుధవారం రోజున ప్రజా సంఘాల కార్యాలయం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బూడిద గోపి అధ్యక్షతన జరిగింది. అనంతరం బూడిద గోపి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు . ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాలకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలి పాపన్న ఏలిన కోటలను పర్యటన కేంద్రాలుగా చేయాలని అన్నారు. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ను 10, లక్షల ఇస్తామని చెప్పారు 2000, పింఛను 4,000 వేలు ఇస్తామని చెప్పారు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎలాంటి షరతులు లేకుండా పించిని ఇవ్వాలని అన్నారు, ప్రతి గ్రామానికి 560 జీవ ప్రకారంగా 5 ఎకరాల భూమి ఇవ్వాలని లేనిచో కొనివ్వాలి అన్నారు బస్వగాని మహేందర్ మాట్లాడుతు సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి ఎక్కడ ప్రమాదం జరిగిన ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వృత్తి ప్రమాదానికి గురైన కుటుంబాలకు పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వృత్తి చేసే ప్రతి గీత కార్మికునికి బైకులు ఇవ్వాలని అన్నారు. అలాగే

తేదీ 10/08/2026 రోజున జనగామ జిల్లా కేంద్రంలో ఉదయం 11 గంటలకు సభ ఉంటుంది వస్తున్న సందర్భంలో జనగామ జిల్లాలో ఉన్న మండలాలు అన్ని గ్రామాల నుండి బైక్ తో కల్లుగీత కార్మికులు నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొని అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు .. ఈ కార్యక్రమం లో కె జి కె స్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, బండపల్లి శంకరయ్య, మాచర్ల రఘురాములు, జిల్లా కమిటీ సభ్యులు బాల్నే ఉమాపతి బస్వ గాని మహేందర్, కమ్మగాని పరశురాములు ,,తాళ్ల పెల్లి మదర్, కుర్ర రాజు, నామాల యాదగిరి, వడ్లకొండ వెంకటేష్ , యాదాండ్ల పరంధామ ,పోతుగంటి కృష్ణమూర్తి, మూల కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ మూల వైకుంఠం, పోతుల ఆంజనేయులు, కుర్ర మధు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ వెంకన్న గుట్టలో వైభవంగా రాజగోపుర నిర్మాణం

### - భక్తుల సహకారంతో ముందుకు సాగుతున్న పంచంతస్తుల రాజగోపురం పనులు

రాజేంద్రనగర్, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ వెంకన్న గుట్టలో పంచంతస్తుల రాజగోపుర నిర్మాణ పనులు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో చేపట్టిన ఈ మహత్తర నిర్మాణంలో ఇప్పటికే మూడో అంతస్తు పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం నాలుగో అంతస్తు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పవిత్రమైన రాజగోపుర నిర్మాణ కార్యక్రమంలో ప్రతి భక్తుడు భాగస్వామి కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. భక్తులు తమ శక్తి మేరకు ధనరూపంలో లేదా నిర్మాణ సామగ్రి రూపంలో విరాళాలు అందించి ఈ దివ్య కార్యానికి సహక రించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల సహకారంతో నిర్మితమయ్యే ఈ రాజగోపురం భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక వారసత్వంగా నిలవనుంది. దైవ సేవలో భాగస్వాములయ్యే ప్రతి ఒక్కరిపై ఏడుకొండల శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ ఆకాంక్షించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 78
గురువారం
06 ఆగష్టు 2026

# ప్రమాదకర కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, బుధవారం జిల్లాలోని ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్ (ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ ) ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.హెచ్ 02, ఎన్.హెచ్ 167 లో గల తరచూ ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ అయినా వెల్కమ్ టూ మిర్యాలగూడ జంక్షన్, నందిపాడు ఎక్స్ రోడ్డు, చిల్లాపురం క్రాస్ రోడ్డు, చింతపల్లి క్రాస్ రోడ్డు, జంకుతాడా రోడ్డు, మిర్యాలగూడ అప్రోచ్ రోడ్డు ప్రాంతాలను సందర్శించి అక్కడ తరచూ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణాలు అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ప్రమాదకర ఓవర్‌టేకింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రహదారి కూడళ్ల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్ మార్కింగ్‌లు చెరిగిపోవడం, అక్రమ పార్కింగ్, రాత్రి వేళల్లో తగిన వెలుతురు లేకపోవడం, రహదారులపై అనధికారిక ప్రవేశాలు (అనాథరైజ్డ్ ఓపెనింగ్స్) వంటి అంశాలని ఎస్పీ గుర్తించారు. పరిశీలన సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, జీబ్రా క్రాసింగ్‌లు, సెంటర్ లైన్లు, రోడ్ మార్కింగ్‌లకు రీ-పెయింటింగ్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, బారికేడింగ్, రిఫ్లెక్టివ్ హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలు, క్యాట్ ఐస్ ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే అన్ని జంక్షన్ల వద్ద అక్రమ పార్కింగ్ పూర్తిగా తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ట్రాఫిక్, పోలీసు, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో అనవసర జంక్షన్లు, అనధికారిక కట్స్ (ఓపెనింగ్స్) సాధ్యమైనంత వరకు మూసివేయడం, అవసరమైన చోట మాత్రమే నియంత్రిత యూ-టర్న్‌లు కల్పించడం, ప్రమాదకర కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని అధిక సంఖ్యలో నియమించి వాహనాల రాకపోకలను నియంత్రించడం, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం, రద్దీ సమయాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, వాహనదారులు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేకింగ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసు శాఖతో పాటు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పీ రవి, సీఐ లు పి. ఎన్. డి ప్రసాద్, సోమనర్సయ్య, నాగభూషణ్, నాగరాజు , ఎస్.ఐ లక్ష్మయ్య, డి.టి.ఆర్.బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, సంబంధిత రోడ్డు భద్రత అధికారులు ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ ,ఎక్సైజ్,ట్రాన్స్ ఫోర్ట్ అధికారులు, స్థానిక ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## బ్రాహ్మణ బస్తీ, సీతాఫలమండి ప్రాంతాల్లో పర్యటించిన మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఆగస్టు 05 (వార్త వేదిక సూర్య)

బ్రాహ్మణ బస్తీ ప్రైమరీ స్కూల్ సమీపంలో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకురావడంతో ఆమె జలమండలి అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యకు గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డా. సామల హేమ, ఎక్కడ సమస్య ఏర్పడిందో వెంటనే గుర్తించి అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని జలమండలి అధికారులను ఆదేశించారు. అనంతరం సీతాఫలమండి ఫ్లైఓవర్ కింద ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం పరిసర ప్రాంతాన్ని సందర్శించారు. బోనాల మహోత్సవాల నేపథ్యంలో రోడ్డు ప్యాచ్‌వర్క్, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానికులు కోరగా, ఆమె వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ప్యాచ్‌వర్క్ పనులను వేగవంతం చేయాలని, ఆలయ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక శానిటేషన్ చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేసి బోనాల పండుగ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని డా. సామల హేమ అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్, నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారుః

## గుడిపల్లి నూతన ఎమ్మార్వో కార్యాలయాన్ని పరిశీలించిన దేవరకొండ ఆర్డిఓ పద్మప్రియ

దేవరకొండ ఆగస్టు 5 ( వార్త వేదిక సూర్య ):-



గుడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన ఎమ్మార్వో కార్యాలయాన్ని దేవరకొండ ఆర్డిఓ ఆకస్మితిగా పరిశీలించినారు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో నూతన ఎమ్మార్వో ఆఫీస్ గా తహసిల్దార్ ఆఫీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే అంతవరకు అద్దె భవనంలో కొనసాగుతున్న ఎమ్మార్వో ఆఫీస్ ను గుడిపల్లి గ్రామపంచాయతీ ఎదురుగా నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా నూతన ఎమ్మార్వో ఆఫీస్ కి దేవరకొండ ఆర్డీవో పద్మప్రియ, ట్రైనీ సబ్ కలెక్టర్ పవన్ కుమార్ గారికి స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించి సాదరంగా స్వాగతం పలికిన ఎమ్మార్వో మధుహాసిని గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గుడిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ కార్యక్రమంలో గణపురం సర్పంచ్ తోటకూరి వెంకటయ్య గుడిపల్లి పంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి ఉప సర్పంచ్ అర్వపల్లి సీనయ్య వార్డు సభ్యులు కత్తుల రమేష్ మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల పరీక్ష ఫీజుల పేరుతో నిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం భారం మోపుతోంది

--బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య):-



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు ఎలాంటి పరీక్ష ఫీజులు వసూలు చేయబోమని హామీ ఇచ్చిందని, కానీ ప్రస్తుతం ఆ హామీని విస్మరించి ఎస్సై పోస్టుకు రూ.1,500, కానిస్టేబుల్ పోస్టుకు రూ.1,000 చొప్పున పరీక్ష ఫీజులు వసూలు చేస్తోందని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, ఇలాంటి భారీ పరీక్ష ఫీజులు విధించడం వారికి అదనపు ఆర్థిక భారం మోపడమేనని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాపారం చేస్తున్నట్లు కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే పరీక్ష ఫీజులను రద్దు చేయాలని లేదా గణనీయంగా తగ్గించాలని, ఎన్నికల హామీలను అమలు చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.

## చేనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు ముగ్గురు గట్టుప్పల వాసుల ఎంపిక

గట్టుప్పల.ఆగస్టు 5.వార్త వేదిక సూర్య:



చేనేత రంగంలో ప్రతిభలో కనబరిచిన వారికి కొండా లక్ష్మణ్ బాపూజీ 2026 అవార్డు గ్రహీతలకు గట్టుప్పల గ్రామం నుండి చేనేత కార్మికులు ముగురు ఎంపికైన్నారు. చేనేత కార్మిక విభాగంలో కొంగరి నరహరి, చెపురి ధనంజయ్య వర్కల యాదయ్య,కార్మిక విభాగంలో అవార్డుకు ఎంపిక చేసినట్లు జిల్లా జౌళిశాఖ సహాయ సంచాలకులు పి .గోవిందయ్య తెలిపారు. వీరికి ఆగస్టు 7 న హైదరాబాద్ లో జరిగే చేనేత దినోత్సవం సందర్భంగా అవార్డులని అందజేయనున్నారు గ్రామానికి చెందిన ముగ్గురు చెనేత కార్మికులు ప్రతిష్టత్మాక చేనేత కార్మిక విభాగం లో అవార్డులకు ఎంపికకావటం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## ఇరగదిండ్ల గోవర్ధన్‌ని పరామర్శించిన వడ్త్య రమేష్

దేవరకొండ ఆగస్టు 5 ( వార్తా వేదిక సూర్య ):-

పెద్ద అడిసర్లపల్లి మండల పరిధిలోని అజ్మాపురం గ్రామశాఖ మాజీ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు ఇరగదిండ్ల గోవర్ధన్ గారికి కొన్ని రోజుల క్రితం పైరాలసిస్ తో బాధపడుతూ కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లో ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొంది వారి నివాసం అజ్మపురంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని కలిసి పరామర్శించారుఅనంతరం వారికి కావలసిన మెడిసిన్ కోసం కొంత నగదు 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో అజ్మాపురం మాజీ సర్పంచ్ రామ కృష్ణ, అఖిల్, శ్రీనివాస్ చారి, పంగ కృష్ణయ్య, కొండలు ,సాయిలు,వెంకటేశ్వర్లు ,సైదులు, వెంకటయ్య, రామ అంజి ,వెంకటయ్య, హనుమంతు ,జయనందం, యాదగిరి ,ఎల్లయ్య , మల్లపురం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మురళి, వెంకటేష్, లక్ష్మణ్ పాల్గొనారు.



దేవరకొండ నియోజకవర్గం పెద్దఅడిసర్లపల్లి మండల పరిధిలోని మధర్ గూడెంకు గ్రామానికి చెందిన పెద్ద సార్లపల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు పాత టీడీపీ మిత్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేబెల్లి గారిని వారి నివాసం మాదరి గూడెంలో వెల్లి పలకరించిన దేవరకొండ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు వడ్త్య రమేష్ గారు మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితును అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తిరుమల గిరి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రవి, వెంకట్ రెడ్డి,జానీ, రామ కృష్ణ, గిరి, కొండల్,తదితరులు పాల్గొనారు

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కి ఘన స్వాగతం పలికిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య):-



ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గారికి కొండమల్లేపల్లి కి వచ్చిన శుభ సందర్భంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి,, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలు, వార్డు మెంబర్లు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేష్ మృతి చాలా బాధాకరం

బీ ఆర్ యస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య):-

చింతపల్లి మండలం కేంద్రానికి చెందిన బీ ఆర్ య స్ పార్టీ నాయకుడు ఐతపాక మహేష్ మృతి చాలా బాధాకరమని బీ ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులుకేతావత్ భీల్యానాయక్ అన్నారు మహేష్ మృత దేహానికిపూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహేష్ కుటుంబానికి బీ ఆ ర్ యస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మహేష్ కుటుంబ సభ్యులకు 15,000 /- పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎల్లంకి అశోక్ ,ఖలీద్,యాదయ్య, శంకర్ , కృష్ణయ్య,స్వామి, పవన్ ,ప్రవీణ్ తదితరులు ఉన్నారు

# భూ భారతి ద్వారా పట్టాలు



- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య):-

దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలంలోని చీత్రియాల, పెద్దమూల, నల్లచెలమూల, బుడ్డోని తండా, కాకునూటి తండా గ్రామాల ప్రజలతో నిర్వహించిన సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పలు కీలక హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థలో ఏర్పడిన లోపాల కారణంగా అనేక మంది నిజమైన రైతుల భూములు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడం, పట్టాలు లేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. దీంతో అర్హులైన రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి కార్యక్రమం ద్వారా నిజమైన అర్హులైన రైతుల భూములకు సమగ్ర సర్వే నిర్వహించి, నిబంధనల ప్రకారం పట్టాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

అదేవిధంగా, నాగార్జునసాగర్ నుండి గాజుబేడా లిఫ్ట్ ద్వారా ఈ గ్రామాల రైతులకు సాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయానికి నీటి కొరత లేకుండా అధికారులు, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

అలాగే, పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, చీత్రియాల మాజీ సర్పంచ్ రంగయ్య, బుడ్డోనితండా మాజీ సర్పంచ్ బాలు నాయక్, మున్నయ్య, వెంకటయ్య, నాగేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, లింగాల పెంటయ్య, ముత్యామయ్య, ఉప సర్పంచ్ తుల్చా, భర్మా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# అండర్-16 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండలో అండర్-16 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు ప్రారంభం అయ్యాయి. ఈ మ్యాచ్ లను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. నల్లగొండలో అండర్-16 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు బుధవారం ప్రారంభమయ్యాయి. యువ క్రికెటర్లలో ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. మ్యాచ్‌ల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమీనుద్దీన్, డీకేఎస్‌వో అక్బర్, అసోసియేషన్ సభ్యుడు షఫీయుద్దీన్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అండర్-16 లీగ్‌లో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే అండర్-16 రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఇటువంటి లీగ్ పోటీలు ఎంతో దోహదపడతాయని, యువ ఆటగాళ్లకు ఇవి మంచి వేదికగా నిలుస్తాయని క్రీడా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి రానున్న డా. విశారదన్ మహారాజు



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య )

ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, బిసి, ఎస్.సి,ఎస్.టి - జె ఏ సి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి,ఎస్.సి,ఎస్.టి - జె ఏ సి జిల్లా అధ్యక్షులు నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్, మల్ల యాదయ్య, ధర్మ సమాజ్ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎల్లయ్య, జగన్, వంశీ, రవి, వినోద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది.



# నాగర్‌కర్నూల్



## భూ భారతి పోర్టల్‌పై పూర్తి అవగాహన పెంచుకోండి

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**భూ రికార్డుల్లో పారదర్శకతే ప్రభుత్వ లక్ష్యం**

**రెవెన్యూ శాఖ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలి**

నాగర్ కర్నూల్ ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ జిల్లాలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన జిల్లాలోని అన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లకు భూ భారతి పోర్టల్ నిర్వహణ, భూ భారతి చట్టం, ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కార విధానంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సకాలంలో సేవలు అందించడం, భూ వివాదాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను రూపొందించిందన్నారు. ఈ లక్ష్యాల సాధనలో రెవెన్యూ శాఖ సిబ్బంది కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు.

భూ భారతి పోర్టల్‌కు సంబంధించిన ఎలాంటి సందేహాలు వచ్చినా సంబంధిత అధికారులను నిస్సందేహంగా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలని శిక్షణలో పాల్గొన్న జూనియర్ అసిస్టెంట్లకు సూచించారు.

కొన్నిసార్లు తెలియకుండానే తప్పులు జరిగే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో తహసీల్దార్లు వంటి అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉద్యోగి తన పనిని అత్యంత నిబద్ధత, ఏకాగ్రతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

దరఖాస్తుదారులకు స్లాట్ బుకింగ్, విచారణ తదితర తేదీల వివరాలను ముందుగానే తెలియజేస్తే వారు సమయపాలన పాటించేందుకు అవకాశం ఉంటుందని, ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

భూ భారతి పోర్టల్ లాగిన్ వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ప్రతి రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ పోర్టల్‌లోని అన్ని మాడ్యూళ్లపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

భూ సంబంధిత దరఖాస్తులను నమోదు చేసే దశ నుంచి పరిష్కరించే వరకు ప్రతి చర్యను ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులో పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సేవలందింపులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

శిక్షణలో భాగంగా భూ భారతి చట్టంలోని వివిధ అధికరణలు, వాటి అమలు విధానం, రెవెన్యూ అధికారుల బాధ్యతలు, చట్టపరమైన అంశాలను సవివరంగా వివరించారు. ప్రస్తుతం భూ భారతి పోర్టల్‌లో భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారానికి 13 రకాల మాడ్యూళ్లు అందుబాటులో ఉన్నాయని, గతంలో ఇదే ప్రక్రియ 33 రకాల మాడ్యూళ్ల ద్వారా నిర్వహించబడేదని, ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం విధానాలను సరళీకృతం చేసి, మాడ్యూళ్ల సంఖ్యను తగ్గిస్తూ సేవల సామర్థ్యాన్ని పెంచిందని వివరించారు.

ప్రతి మాడ్యూల్ పరిధి, దరఖాస్తుల నమోదు విధానం, పరిశీలన, ధ్రువీకరణ, అనుమతులు, తిరస్కరణకు గల కారణాలు, ఆన్‌లైన్ ప్రక్రియలో పాటించాల్సిన జాగ్రత్తలను ఉదాహరణలతో వివరించారు. శిక్షణలో పాల్గొన్న జూనియర్ అసిస్టెంట్లు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ, భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలందించే విధంగా సూచనలు చేశారు.


జిల్లాలో భూ పరిపాలనను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలకమని, భూ భారతి పోర్టల్‌పై పూర్తి స్థాయి అవగాహనతో పనిచేయడం ద్వారా భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం వేగవంతమై, ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.

ఆర్డీవో బన్సీలాల్, శిక్షణ తరగతుల్లో రెవెన్యూ అంశాలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కార విధానం, భూ రికార్డుల నిర్వహణ చరిత్ర తదితర అంశాలపై జూనియర్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్, ఆర్డీవో బన్సీలాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, రెవెన్యూ శాఖ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నీల్ అర్మ్‌స్ట్రాంగ్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గ్రీన్ బోర్డ్ వితరణ

నాగర్ కర్నూల్ ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :



చారకొండ మండల పరిధిలోని గోకారం ప్రాథమికోన్నత పాఠశాలలో క్లాస్ మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో నీల్ ఆల్ స్ట్రాంగ్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు దాత ఆర్. నీహిరా గ్రీన్ బోర్డు లను వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, క్లాస్ మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్, క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. క్లాస్మేట్ క్లబ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసింహారావు ఉపాధ్యాయులు గోపాల్ మరియు జిల్లా అధికారులు శివశంకర్, బాలాగోపాలం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ కళాశాలను కొల్లాపూర్ కే తేవాలి



ఆగస్టు05వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

గతంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్ని వసతులు కల్పించారు కావున ఎందుకు ప్రభుత్వం మోజర్లకు తరలించింది ప్రభుత్వం సమాధానం చెప్పాలి డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ డిప్యూటీ సర్పంచ్ యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పరశురాం మాట్లాడుతూ విద్యారంగంలో వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కేసిఆర్ సర్కార్ హయాంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను 2023 సెప్టెంబర్ నెలలో ప్రారంభమై కళాశాలలో తరగతులు కొనసాగుతుండగా రాజకీయ కుట్రలో భాగంగానే ఇక్కడి కళాశాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోజర్లకు తరలించిందని అన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు జోక్యం చేసుకోని ఆ కళాశాలను తిరిగి కొల్లాపూర్ కే తేవాలని డిమాండ్ చేశారు విద్యార్థులకు సౌకర్యాలు భవనం లేదన్న కారణం చూపుతూ ఇక్కడి నుంచి మోజర్లకు కళాశాలను తరలించడం సరికాదని అన్నారు కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే అన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి విద్యార్థి సంఘం యూఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

నాగర్ కర్నూల్ ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలో రాష్ట్ర డిజిపి వారి ఆదేశాల మేరకు బుధవారం సైబర్ జాగ్రుక్త దివాస్ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జిల్లాలో ఉన్న బ్యాంకర్స్ మరియు వివిధ అసోసియేషన్ యొక్క సభ్యులను మరియు సైబర్ క్రైమ్ బాధితులను జిల్లా ఎస్పీ ఆఫీస్ కి పిలిపించి వారికి పలు సూచనలు మరియు సలహాలు ఇచ్చి సైబర్ బారిన పడిన వారిని పిలిపించి వారు ఎలా మోసపోయారు అనే దానిమీద అందరికీ అవగాహన కల్పించడం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కింది అంశాలపై అవగాహన కల్పించారు:

ఇన్‌పర్సోనేషన్ ఫ్రాడ్,ఆల్టర్ ఈగో,నకిలీగుర్తింపు ఒకరి పేరుతో మరొకరు నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి మోసాలకు పాల్పడటం.

కార్డు మోసాలు క్రెడిట్ కార్డ్ మరియు డెబిట్ కార్డ్ వివరాలు, ఓటీపీలు సేకరించి బ్యాంకు ఖాతాలోని డబ్బులు కాజేయడం.

ఈ-కామర్స్ సైట్ ఫ్రాడ్స్ ఆన్‌లైన్ షాపింగ్ సైట్ల పేరుతో నకిలీ ఆఫర్లు చూపిస్తూ ప్రజలను మోసం చేయడం.

ఇన్వెస్ట్‌మెంట్ ఉ లోన్ యాప్స్ జిల్లాలో ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న పెట్టుబడి మోసాలు ఇన్వెస్ట్మెంట్ లోన్స్ మరియు నకిలీ లోన్ యాప్‌ల ఉచ్చులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జాబ్ ఫ్రాడ్స్ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను ఆశ చూపి డబ్బులు వసూలు చేసే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని



హెచ్చరించారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేష్ గారి ఆధ్వర్యంలో అందరి తోటి సైబర్ బారిన పడబోమని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది

జిల్లాలో ఎవరైనా సైబర్ క్రైమ్ గురైతే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కి వెళ్లి సైబర్ క్రైమ్ వారియర్ వద్ద ఫిర్యాదు చేయాలని సూచించారు ,అలాగే మీరు సైబర్ బారిన పడినట్టు మీకు తెలిస్తే 1930 తో పాటు మీయొక్క బ్యాంక్ అకౌంట్ ఏ బ్యాంకులో ఉందో ఆ బ్యాంక్ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ నీ తెలుసుకొని వారికి కూడా తెలియ చేయాల్సిందిగా అలాగే ఇక్కడికి వచ్చిన బ్యాంకర్స్ మరియు వివిధ అసోసియేషన్ అధ్యక్షులకు మీ మీ యొక్క విభాగాలలో కూడా సైబర్ క్రైమ్ మీద అవగాహన సదస్సులు కల్పించి వారిని సైబర్ బారిన పడకుండా మీ వంతు సాయం చేయాలని జిల్లా ఎస్పీ గారు కోరారు...

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు , సైబర్ క్రైమ్ ఎస్ఐ గిరి మనోహర్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామ్ లాల్ , డి సి ఆర్ బి ఎస్ ఐ రమేష్ , పైటికూర్ సిబ్బంది మరియు జిల్లా సైబర్ క్రైమ్ టీం సభ్యులు రవికుమార్, తేజశ్రీ , స్వాతి పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం



నాగర్ కర్నూల్ ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) ؛

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన తొలి సంవత్సరం విద్యార్థుల కోసం బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో ఉన్నత విద్యపై అవగాహన పెంపొందించడంతో పాటు కళాశాల విద్యా విధానం, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంపై దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. గీతాంజలి ముఖ్య అతిథిగా, కీనోట్ స్పీకర్‌గా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, పుస్తక విజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ పరిజ్ఞానం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఆమె అన్నారు.

కళాశాలలో అందుబాటులో ఉన్న గ్రంథాలయం, ప్రయోగశాలలు, కెరీర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు వంటి అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజంపై బాధ్యతాయుత దృక్పథం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర అధ్యయనం విద్యార్థులను విజయపథంలో నడిపిస్తాయని పేర్కొన్నారు.


కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ అధ్యక్షత వహించారు. ఓరియంటేషన్‌లో అందించిన సూచనలను విద్యార్థులు ఆచరణలో పెట్టుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ బి. వనిత, అధ్యాపకులు అంజయ్య, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, తొలి సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి

నాగర్‌కర్నూల్ ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన గుంటి శ్యామ్ సాగర్ ఆరోగ్య సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ని కలిసి తమ పరిస్థితిని వివరించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు

వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3,00,000 లక్షలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో హరీష్



రెడ్డి ,వీరేందర్ రెడ్డి మరియు తదిరులు పాల్గొన్నారు.

## సురవరం ప్రతాప్ రెడ్డి ప్రెస్ క్లబ్‌కు రూ.20 లక్షలు మంజూరు

ఆగస్టు05వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

వనపర్తి సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ శాశ్వత భవన నిర్మాణానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు రూ. 20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులను మంజూరు చేశారు. ఇటీవల వనపర్తి ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం కావాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి విన్నవించగా.. స్పందించిన మంత్రి అప్పటికప్పుడే నిధులు మంజూరు చేయనున్నట్లు ప్రకటన చేశారు. ఎమ్మెల్యే సూచన మేరకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అడ్మినిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి బుధవారం 20 లక్షల నిధులు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ జారీ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులకు తగిన వసతులు, సౌకార్యాలు కల్పించడం మా కర్తవ్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ శాశ్వత భవనం త్వరగా నిర్మాణం చేయించి అందజేస్తాని తెలిపారు. నిధుల మంజూరుపై సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు,కార్యదర్శి, సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం జర్నలిస్టుల ఐక్యతకు, వృత్తి అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

## ఈనెల 10న జైలు భరో కార్యక్రమం

ఆగస్టు05వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



ఈనెల 10న తలపెట్టిన జైలు భరో కార్యక్రమంలో పాల్గొంటామని పానగల్ మండల గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో గోవిందరావుకు ముందస్తు నోటీసు అందించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్యన్ రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా, కార్మిక వ్యతిరేక కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ

**'సురక్షా కా తిరంగా' పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ డి. జానకి...**

**ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీలో సైబర్ జాగృక్తా దివస్ కార్యక్రమం**

**1100 మంది విద్యార్థులతో అవగాహన, ప్రతిజ్ఞ..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య ):







తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సైబర్ జాగృక్తా దివస్"లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ బుధవారం "సురక్షా కా తిరంగా -- స్టే అలెర్ట్ , స్టే అవేర్నెస్ , స్టే సైబర్ సేఫ్ " సందేశంతో ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీలో విస్తృత సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి, ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం సోషల్ మీడియా, నకిలీ పెట్టుబడి పథకాలు, ట్రేడింగ్ యాప్‌లు, లోన్ యాప్‌లు, క్యూ ఆర్ కోడ్‌లు, ఆన్‌లైన్ ఉద్యోగాలు, "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలు పెరుగుతున్నాయని తెలిపారు. అధిక లాభాల ఆశతో పెట్టుబడులు పెట్టే ముందు సంస్థల విశ్వసనీయతను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసే మోసగాళ్లను నమ్మవద్దని, పోలీసులు లేదా ఇతర దర్యాప్తు సంస్థల పేరుతో వీడియో కాల్స్ చేసి బెదిరించే వారిని విశ్వసించవద్దని స్పష్టం చేశారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. త్వరగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో విద్యార్థులు సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ "సురక్షా కా తిరంగా" పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్, ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జోషి, రూరల్ సీఐ గాంధీ నాయక్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఐటీ సెల్ అధికారులు, అధ్యాపకులు, కళాబృందం సభ్యులు మరియు సుమారు 1,100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 78
గురువారం 06 ఆగష్టు 2026



## కొల్లూరు జీపీ నర్సరీని పరిశీలించిన మండల అధికారులు...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య):
నవాబుపేట మండలంలోని కొల్లూరు గ్రామపంచాయతీ నర్సరీని బుధవారం ఎంపీడీవో జయరాం నాయక్ (ఎంపీఓ)తో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి కేటాయించిన మొక్కల నాటే లక్ష్యాన్ని వారం రోజుల్లోగా పూర్తి చేయాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. మొక్కల సంరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుని, లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించాలని సూచించారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ

### గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య ):



రాజాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేసి, తల్లి-శిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.
గ్రామ సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్ మరియు అంగన్‌వాడీ సూపర్వైజర్ నాగేంద్రమ్మ మాట్లాడుతూ, ప్రతి తల్లి శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా గర్భిణీలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పుట్టబోయే శిశువు కూడా ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, పుట్టిన వెంటనే తల్లిపాలను అందించడం ఎంతో ముఖ్యమని వివరించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ మంత్రి రామచందర్, అంగన్‌వాడీ టీచర్ విజయకుమారి, ఏఎన్ఎం సుజాత, వార్డు సభ్యులు గుడ్ల స్వరూప, శ్రీశైలం, అనిల్ కుమార్, ఆశా వర్కర్ సరోజ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం..

### 'హర్ ఘర్ తిరంగ' విజయవంతానికి పిలుపు...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య ):





భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు అధ్యక్షతన జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతం రావు, హర్ ఘర్ తిరంగ' రాష్ట్ర కో-కన్వీనర్ కట్ట సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆగస్టు 15న నిర్వహించే 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని గౌతం రావు, కట్ట సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.
అలాగే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఎ-2లు) పోలింగ్ బూత్‌ల వారీగా బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకుంటూ చురుకుగా పాల్గొనాలని నాయకులు సూచించారు.
ప్రజా సమస్యలపై అన్ని మోర్చాలు సమన్వయంతో నిరంతరం పోరాటాలు నిర్వహించాలని, పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా వివిధ మోర్చాలకు నూతనంగా నియమితులైన అధ్యక్షులను ఘనంగా సన్మానించారు.
సమావేశంలో జిల్లా ఇంచార్జి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, నరసింహ, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ లీకేజీ ఘటనపై ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి



కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడిన ఎంపీ -- మృతుల కుటుంబాలకు న్యాయం, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్తా వేదిక సూర్య ):
కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కడెచూర్--బడియాల్ పారిశ్రామిక ప్రాంతంలోని సీఐల్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ కంపెనీలో జరిగిన కెమికల్ లీకేజీ ప్రమాదంపై మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన నారాయణపేట జిల్లా కృష్ణా మండలం అలంపల్లి గ్రామానికి చెందిన కట్ల గణేష్‌తో పాటు మధ్యప్రదేశ్‌కు చెందిన విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ మృతి చెందడం బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ప్రమాద ఘటనపై యాదగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడిన ఎంపీ డీకే అరుణ, మృతుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని, గాయపడిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువకులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు.
అలాగే మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి కంపెనీ యాజమాన్యం అండగా నిలిచి తగిన నష్టపరిహారం అందించాలని, కార్మిక బీమాతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా ఎక్స్‌గ్రేషియా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

# దేవరకద్ర మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష



### జవాబుదారీతనంతో పనిచేయాలని..

### పెండింగ్ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, ఆదేశం...

### చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య ):
దేవరకద్ర మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పాల్గొని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్య, వైద్యం, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, అటవీ, పశుసంవర్ధక తదితర శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు. సమీక్ష అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ భూ సమస్యలు, ప్రజల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో అడ్మిషన్లు పెరుగుతున్నాయని పేర్కొంటూ విద్యారంగంపై ప్రత్యేక దృష్టి కొనసాగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో కొత్త అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది



అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు త్వరలో ట్రాన్స్‌ఫార్మర్లు, ఏబీ స్విచ్‌లు, విద్యుత్ స్తంభాల పంపిణీ చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల అందుబాటు, గ్రామీణ పరిశుభ్రత, రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్న ఎమ్మెల్యే, అధికారులు వాట్సాప్ గ్రూపుల ద్వారా సర్పంచులతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తురుక కాశ కమ్యూనిటీకి చెందిన లబ్ధిదారులకు జనరేటర్లు, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహనే రక్షణకు తొలి అడుగు



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'సురక్షా కా తిరంగా' కార్యక్రమం...

### సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన...

### సురక్షా కా తిరంగా'తో సైబర్ భద్రతపై చైతన్యం..

### సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:..

### ఎస్సై నరేందర్...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య ):
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై నవాబుపేట ఎస్సై నరేందర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని



వివరించారు. ఆన్‌లైన్ మోసాలను ఎలా గుర్తించాలి, వాటి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా పెట్టుబడుల పేరుతో జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ప్రకటనలు మరియు సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల గురించి వివరించారు. అలాగే ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని ఎస్సై సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .సైబరక్రైమ్ .గోవ్ .ఇన్ ౦( హెచ్ టి టి పి ://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబరక్రైమ్ .గోవ్ .ఇన్ ) వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నవాబ్‌పేట పరిధిలోని గ్రామాల కు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా నవాబ్‌పేట ఎస్సై నరేందర్ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.



మహబూబ్‌నగర్



## నవోదయ ఫౌండేషన్ డే వేడుకల్లో జిల్లా ఎస్పీ డి. జానకి..

### కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలి...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య ):



మహబూబ్‌నగర్ పట్టణంలోని బండమీదిపల్లిలో గల జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం నిర్వహించిన నవోదయ ఫౌండేషన్ డే వేడుకలకు జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ దేశానికి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతున్నాయని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
అనంతరం జిల్లా ఎస్పీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, లక్ష్యాలు, భవిష్యత్ ఆశయాల గురించి తెలుసుకుని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ భాస్కరాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క

### గాంధీ భవన్‌లో 'ప్రజలతో ముఖాముఖి'...

### వినతులపై వెంటనే చర్యలకు ఆదేశాలు

హైదరాబాద్ ఆగస్టు 5 ( వార్త వేదిక సూర్య )



కామారెడ్డికి రూ.70.19 కోట్ల గ్రామీణ రహదారులు... హైదరాబాద్‌లో వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం
హైదరాబాద్, ఆగస్టు 5: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించి ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా ధరణి అమలులో జరిగిన అక్రమాలు, భూ ఆక్రమణలు, పట్టాదారు పాస్ పుస్తకాల మార్పులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పోలీసు నియామకాల్లో వయోపరిమితి పెంపు, గత ప్రభుత్వ హయాంలో నమోదైన పోలీసు కేసుల ఉపసంహరణ, అటవీ శాఖ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు. వాటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
మంత్రి మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలమని, ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.
అనంతరం హ్యామ్ విధానంలో కామారెడ్డి నియోజకవర్గానికి రూ.70.19 కోట్ల విలువైన గ్రామీణ రహదారులు మంజూరు చేసినందుకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో పాటు కామారెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి సీతక్కను సచివాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. కామారెడ్డి చరిత్రలో ఈ స్థాయిలో గ్రామీణ రహదారులకు నిధులు మంజూరైన సందర్భం ఇదే తొలిసారని వారు పేర్కొన్నారు.
సోమాజిగూడలోని హోటల్ కత్రియలో వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ ప్రతినిధి కార్యాలయాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్--రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహ, సహకార సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. విద్య, వైద్యం, పరిశోధన, సాంకేతికత, పర్యాటకం, సంస్కృతి, వ్యాపారం వంటి రంగాల్లో ఈ కార్యాలయం కొత్త అవకాశాలకు వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రపంచ శాంతి, అంతర్జాతీయ స్నేహం, ప్రజల మధ్య ఐక్యతకు ఇటువంటి వేదికలు దోహదపడతాయని, ఇలాంటి కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 78 || గురువారం ఆగస్టు, 6, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ మోసాలను అరికట్టవచ్చు

**- ఎస్పీ అక్షాంశ్ యాదవ్**





**భువనగిరి టౌన్ ఆగస్టు 5, వార్త వేదిక సూర్య** సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్. జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్. జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్ మాట్లాడుతూ, సమాచార సాంకేతికత విస్తృతంగా వినియోగంలోకి వచ్చిన నేపథ్యంలో సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. లోన్ యాప్‌లు, పార్సిల్ ఫ్రాడ్‌లు, డిజిటల్ అరెస్ట్‌లు, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ప్రతి వార్డు, కాలనీలో నిర్వహించాలని కోరారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ముఖ్యంగా వ్యాపారవేత్తలు, మహిళలు, విద్యార్థులు ఎక్కువగా మోసాలకు గురవుతున్నారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. తెలియని లింక్‌లను క్లిక్ చేయకుండా, సోషల్ మీడియాలో వచ్చే పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, డీఎస్పీ రవీందర్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సు ముగింపులో పాల్గొన్న వారికి సైబర్ నేరాల నివారణపై అవగాహన కరపత్రాలను పంపిణీ చేయగా, తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని భువనగిరి ఏసీపీ. యాదగిరిగుట్ట ఏసిపి. భువనగిరి పట్టణ సీఐ ఎం. రమేష్. రూలర్ సీఐ. పోలీస్ ఉన్నంత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 2కే రన్




**భువనగిరి టౌన్ ఆగస్టు 5, వార్త వేదిక సూర్య** మత్తుపదార్థాలు, డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం 2కే రన్ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ యాదవ్, పట్టణ సీఐ రమేష్, ఎస్ఐ లక్ష్మీ నరసయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జంగీర్, మాజీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ, డీసీసీ కార్యదర్శి మజార్ బాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలు, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యపై దృష్టి సారించి ఉన్నత చదువులు అభ్యసిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మత్తు అలవాట్లకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు.

అనంతరం డీఎస్పీ రవీందర్ యాదవ్, సీఐ రమేష్ సంయుక్తంగా జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ ర్యాలీలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తుపదార్థాల నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టు సందీప్, రేగు రమేష్, సన్నీ, మసూద్, నితీష్, సాయిచరణ్, జలీల్, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వర్షానికి నీట మునిగిన ఆరు పూరిగుడిసెలు..

**- అధికారుల నిర్లక్ష్యంపై బాధితుల ఆవేదన**



**భువనగిరి రూరల్ ఆగస్టు 5 (వార్త వేదిక సూర్య) :** భువనగిరి మండలం నందనం గ్రామ పంచాయతీ పరిధిలోని సింగిరెడ్డిగూడెం లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆరు పూరిగుడిసెలు పూర్తిగా నీటమునిగాయి. వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో వంట సామాగ్రి, బట్టలు, గృహోపకరణాలు నీటిపాలయ్యాయి. కొన్ని గుడిసెల పైకప్పులు కూడా దెబ్బతిని లేచిపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామానికి 21 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినప్పటికీ, ఈ ఆరు పూరిగుడిసెలు ఆ జాబితాలో లేవు అని తెలిపారు. తమ గుడిసెలు జిల్లా కలెక్టర్ లాగింగ్‌లో నమోదై ఉన్నప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారుతాము ఎన్నోసార్లు అధికారులకు దరఖాస్తులు సమర్పించామని, అధికారులు వచ్చి ఫోటోలు తీసుకెళ్లడం, "మీ ఇల్లు ఆమోదం పొందింది" అని చెప్పడం తప్ప ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని బాధితులు తెలిపారు. గ్రామపంచాయతీ సమావేశాల్లో తమ ఇళ్లు ఆమోదం పొందాయని చెబుతున్నప్పటికీ, వాస్తవంగా ఇళ్ల నిర్మాణానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు.

ఇప్పటికే పక్కా ఇళ్లు ఉన్న కొందరికి ప్రభుత్వ పథకం కింద ఇళ్లు కేటాయించారని, తమలాంటి నిరుపేదలకు జిల్లా అధికారులు. స్థానిక ఎమ్మెల్యే. పూరిగుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని, లేకుంటే జిల్లా కలెక్టర్‌ను కలిసి న్యాయం కోరుతామని బాధిత కుటుంబాలు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో నిరుపేద కుటుంబ సభ్యులు. స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జయిని మహంకాళి దేవాలయ కమిటీ సభ్యురాలికి సన్మానం



**చౌటుప్పల్ ఆగస్టు 5 వార్తా వేదిక సూర్య** లష్కర్, సికింద్రాబాద్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో దేవాలయ కమిటీ సభ్యురాలిగా నూతనంగా నియమితులైన మంత్రి సోనాలి బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నర్సింహ కురుమ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గణం నర్సింహ కురుమ మాట్లాడుతూ, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం తెలంగాణ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, అలాంటి పవిత్ర దేవాలయ కమిటీలో మంత్రి సోనాలి గారికి సభ్యత్వం లభించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఆమె సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రజలతో మమేకమయ్యే తత్వం దేవాలయ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, దేవాలయ పరిరక్షణతో పాటు సంప్రదాయాలను మరింత వైభవంగా కొనసాగించడంలో ఆమె కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక రంగంలో విశేష సేవలు అందించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మంత్రి సోనాలి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఉజ్జయిని మహంకాళి దేవాలయ కమిటీ సభ్యురాలిగా అవకాశం కల్పించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో భక్తుల సంక్షేమం, దేవాలయ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తానని చెప్పారు. దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, ఆలయ ప్రతిష్ఠను మరింత పెంపొందించేందుకు కమిటీ సభ్యులతో సమన్వయంగా కృషి చేస్తానని తెలిపారు. తనను కలిసి అభినందించిన గణం నర్సింహ కురుమతో పాటు బీసీ సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దలు మంత్రి కళావతి కురుమ, అగ్రికల్చర్ బోర్డు మెంబర్ మందారం కృష్ణ కురుమ, తెలంగాణ కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ కురుమ, ఓయూ విద్యార్థి సంఘం నాయకులు కొంగల పాండు, బీసీ సంఘం నాయకులు, సామాజిక కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరగగా, హాజరైన నాయకులు మంత్రి సోనాలి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె దేవాలయ కమిటీ సభ్యురాలిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.

# సెంట్రింగ్ యూనియన్ అధ్యకుడు సతీష్ కు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య);** స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జంగ సతీష్ ను బి.ఆర్.ఎస్.పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, స్థానిక బి.ఆర్.ఎస్ కూరెళ్ల సురేష్,చేతరాశి వెంకన్న, మొరిగాల శ్రీను, చుక్క అశోక్,అన్నందాసు మత్స్యగిరి, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**మోత్కూరు, ఆగస్టు 05 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని అనాజీపురం గ్రామంలో ఇటీవల అకాల మృతి చెందిన దూడల తిమ్మయ్య, డెంకల రవి కుటుంబాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిమ్మయ్య, రవి, కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనాజీపురం, పాలడుగు సర్పంచులు బీసు వెంకటయ్య, అంతటి భగవంత్ కాంగ్రెస్ పార్టీ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, గడ్డం సోమనర్సయ్య లింగాల నర్సిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు ఎడ్ల భగవంత్ ,చింతల విజయభాస్కర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి దేవర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**భువనగిరి టౌన్ ఆగస్టు 5:,వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్ బీసీ కాలనీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరయ్యారు . తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. మొదట వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించి, అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పించే తొలి టీకాలా పనిచేస్తాయని వివరించారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ తుమేటి పాండు, 32వ వార్డు కౌన్సిలర్ బర్రె సంగవి కరుణాకర్, 33వ వార్డు కౌన్సిలర్ నాకోటి నాగేష్ .ఐసీడీఎస్ సూపర్వైజర్లు పద్మ, అన్వర్, అంగన్‌వాడీ టీచర్లు భాగ్య, రుక్మిణి, భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు






# సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి



**భువనగిరి టౌన్ ఆగస్టు 5 వార్త వేదిక సూర్య :** ఆగస్టు 16, 17, 18 తేదీల్లో భువనగిరిలో నిర్వహించనున్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరిలో మున్సిపల్ కార్మికులతో కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని రకాల కార్మికులు, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనంగా నెలకు రూ.26 వేల చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలకు అఖిల భారత, రాష్ట్ర నాయకత్వంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు వెల్లడించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్ కోడ్ల అమలుకు సహకరిస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. జీవో ఎం.ఎస్. నెం.6లో ఉన్న లోపాలను సవరించి, శాస్త్రీయ విధానంలో కనీస వేతనాలను నిర్ణయించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, భువనగిరిలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాల విజయవంతానికి కార్మికులు, ప్రజలు తమ వంతు ఆర్థిక, నైతిక సహకారాన్ని అందించాలని మాయ కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సల్ల రాజయ్య, పాకాల శోభ, గంగారపు పద్మ తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**